# ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి
# 2013 లో 5వ నిబంధన

**(ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రము 2వ భాగంలో జూలై 30, 2013 తేదీన ప్రచురించబడినది)**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (అధికారులు మరియు సిబ్బంది నియామక పద్ధతి మరియు సేవా షరతులు) నిబంధన, 2013 – ఇది 1999 లోని 3వ ప్రధాన నిబంధనకు అనుబంధమైన నిబంధన.

కేంద్ర విద్యుత్ చట్టము, 2003 లోని 91 (2); 91 (3) మరియు 181 వ పరిచ్ఛేదముల ద్వారా లభించిన అధికారములను మరియు ఈ విషయంలో వీలు కల్పించే అన్ని ఇతర అధికారములను వినియోగిస్తూ, రాష్ట్రప్రభుత్వము యొక్క పూర్వ ఆమోదముతో, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి 1999 లోని ప్రధాన నిబంధన నం.3/1999 కి అనుబంధ నిబంధనగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (అధికారులు మరియు సిబ్బంది నియామక పద్ధతి మరియు సేవా షరతులు) నిబంధన, 2013 ను జారీచేయడమైనది:-

## అధ్యాయము - 1

**సంగ్రహనామం:**

1. (1) ఈ నిబంధనను ప్రధాన నిబంధన (నం.3/1999) కు అనుబంధమైన, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (అధికారులు మరియు సిబ్బంది నియామక పద్ధతి మరియు సేవా షరతులు) నిబంధన, 2013 గా పిలువవచ్చును.

   (2) ఈ నిబంధన ఆంధ్రప్రదేశ్ రాజపత్రములో ప్రచురించబడిన తేదీ నుండి అమలులోనికి వచ్చును.

**వర్తింపు:**

2. (1) ఈ నిబంధన, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి యొక్క అధికారులు / సిబ్బంది అందరికీ వర్తించును.

   (2) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని రాష్ట్ర మరియు అధీనస్థ సేవలకు వర్తించే సాధారణ నియమాలన్నీ ఈ నియమాలలోనూ, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (అధికారులు మరియు సిబ్బంది నియామక పద్ధతి మరియు సేవా షరతులు) నిబంధన, 1999 లోనూ ఇతరవిధంగా నిబంధించబడితే తప్ప, ఈ సేవలలోని సభ్యులందరికీ వర్తించును మరియు ప్రత్యేక విభాగంగా డిప్యుటేషనుపై నియమించబడిన అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు వారి మాతృ సేవలో వారికి వర్తించే ప్రత్యేక నియమాలు వర్తించును.

## అధ్యాయము - 2

**మంజూరైన ఉద్యోగాలను తరగతులు మరియు విభాగాలుగా ఏర్పరచుట ఏర్పాటు:**

ఈ సేవలలో ఈ క్రింది తరగతుల మరియు కేటగిరీల ఉద్యోగాలు చేరియుండును, అవేవనగా:-

తరగతి-ఏ విభాగం-1 (ఏ) మండలి కార్యదర్శి

(బి) సంచాలకులు (ఇంజనీరింగు)

(సి) సంచాలకులు (న్యాయ)

(డి) సంచాలకులు (ట్యారిఫ్)

(ఇ) సంచాలకులు (పరిపాలన)

విభాగం-2 (ఏ) సంయుక్త సంచాలకులు (ఇంజనీరింగు)

(బి) సంయుక్త సంచాలకులు (న్యాయ)

(సి) సంయుక్త సంచాలకులు (ట్యారిఫ్) (ఖాతాలు & ఆర్థిక విశ్లేషణ)

(డి) సంయుక్త సంచాలకులు (ట్యారిఫ్) (ఆర్థిక శాస్త్రము)

(ఇ) సంయుక్త సంచాలకులు (ట్యారిఫ్) (ఇంజనీరింగు)

(ఎఫ్) సంయుక్త సంచాలకులు (సమాచార సాంకేతిక శాస్త్రం)

విభాగం-3 (ఏ) ఉప-సంచాలకులు / ప్రసారణ

(బి) ఉప-సంచాలకులు / పంపిణీ

(సి) ఉప-సంచాలకులు / న్యాయ

(డి) ఉప-సంచాలకులు / ట్యారిఫ్ (ఖాతాలు & ఆర్థిక విశ్లేషణ)

(ఇ) ఉప-సంచాలకులు / ట్యారిఫ్ (ఆర్థిక శాస్త్రము)

(ఎఫ్) ఉప-సంచాలకులు / ట్యారిఫ్ (ఇంజనీరింగు)

(జి) ఉప-సంచాలకులు (సమాచార సాంకేతిక శాస్త్రం)

(హెచ్) ఉప-సంచాలకులు / సిబ్బంది

(ఐ) ఉప-సంచాలకులు / చెల్లింపులు & ఖాతాలు

(జె) ఉప-సంచాలకులు / వినియోగదారుల సహాయం

(1) (కె) మండలి కార్యదర్శికి కార్యనిర్వాహక సహాయకుడు

* (ఎల్) ఉప-సంచాలకులు / ప్రణాళిక & విద్యుత్తు సేకరణ

* (ఎమ్) ఉప-సంచాలకులు / శాసన సేకరణ కార్య విధానములు

తరగతి-బి విభాగం-1 (ఏ) సిబ్బంది పాలన అధికారి

(బి) ఖాతాల అధికారి (2)

తరగతి-సి విభాగం-1 ఆంతరంగిక కార్యదర్శి

విభాగం-2 భద్రతా అధికారి

| | | | |
|---|---|---|---|
| | విభాగం-3 | (ఏ) | జూనియర్ సిబ్బంది పాలనా అధికారి |
| | | (బి) | క్యాషియరు |
| | | (సి) | స్టెనో-కం-కంప్యూటరు ఆపరేటరు |
| | | (డి) | లైబ్రేరియన్ |
| | విభాగం-4 | (ఏ) | సిబ్బంది పాలన సహాయకుడు |
| | | (బి) | క్లర్కు-కం-కంప్యూటరు ఆపరేటరు |
| | విభాగం-5 | (ఏ) | రిసెప్షనిస్టు |
| | | (బి) | టెలిఫోను ఆపరేటరు |
| తరగతి-డి | విభాగం-1 | (ఏ) | మెస్సెంజరు |
| | | (బి) | కేర్‌టేకరు |
| | | (సి) | డ్రైవరు |
| | విభాగం-2 | (ఏ) | కార్యాలయ సబార్డినేట్లు (3) |
| | | (బి) | సెక్యూరిటీగార్డులు |

## 4. నియామక అధికారి:

నియామక అధికారిగా తరగతి-ఏ మరియు తరగతి-బి ల క్రింద విభాగం ఉద్యోగాల కొరకు మండలి అధ్యక్షులు ఉందురు మరియు తరగతి-సి, తరగతి-డి ల క్రింది విభాగం ఉద్యోగాలకు సంచాలకులు (పరిపాలన) ఉందురు.

---

*ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లేఖ సం.5141/పిఆర్-III(1)/2007, తేదీ 4.7.2009 ద్వారా ఆమోదించిన విధంగా ఒక ఉప-సంచాలకుల పోస్టు పేరు మార్చబడినది.

(1) 'ఉప-సంచాలకులు (ప్రసార సాధనాలు)' ఉద్యోగాన్ని, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (అధికారులు మరియు సిబ్బంది నియామక పద్ధతి మరియు సేవా షరతులు) (మొదటి సవరణ) నిబంధన, 2006 ద్వారాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లేఖ సం.4036/పిఆర్-III(1)/2005, తేదీ 21.2.2006 ద్వారా పొందిన అంగీకారముతో "మండలి కార్యదర్శికి కార్యనిర్వాహక సహాయకుడు" గా మార్చడమైనది.

(2) వ్యవహారము సం.ఏపిఇఆర్‌సి/ఎడబ్ల్యు/17/2003, తేదీ 11.7.2003 ద్వారా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లేఖ సం.2395/పిఆర్-III(1)/2003, తేదీ 7.7.2003 ద్వారా అందిన అనుమతి ప్రకారం "గణాధికారి" పోస్టును "ఖాతాల అధికారి" గా స్థాయి పెంచడమైనది.

(3) జి.ఓ.(పి) నం.142, ఆర్థిక (పి.సి-1) శాఖ, తేదీ 6.6.2006 ప్రకారం సర్క్యులరు సం.11 తేదీ 25.7.2006 ద్వారా "అటెండరు" పోస్టును "కార్యాలయ సబార్డినేటు" గా మార్చడమైనది.

## పదోన్నతులు:

5. (1) మండలి,-

(ఏ) ఏదేని విభాగం లేక ఉద్యోగంలో నియామకము కొరకు ఈ నిబంధనలలోని ఖండము-6 లో ఒకటి లేక అంతకంటె ఎక్కువ పద్ధతులు నిబంధించబడినప్పుడు, ప్రతి పద్ధతి ద్వారా భర్తీ చేయబడు ఖాళీలకు నిష్పత్తిని నిర్ధారించవచ్చును.

(బి) నేరుగా నియామకము చేయు సందర్భములలో అట్టి నియామకము ఏ రీతిలో చేయబడునో తెలుపవచ్చును.

(సి) ఒక ప్రత్యేకమైన సమయంలో పనిభారాన్ని బట్టి ఖాళీగా ఉన్న ఉద్యోగాన్ని భర్తీ చేయుటకు లేక చేయకుండుటకు మండలికి హక్కు ఉండును.

(2) సేవకు చెందిన ఏ సభ్యుడు గాని, సేవలో అతడు నియమించబడిన విభాగం నుండి పదోన్నతికి, ఆ విభాగంలో అతడు సంతృప్తికరంగా అర్హత నిర్ణయ కాలంను పూర్తిచేసిననే తప్ప, అర్హుడు కాదు.

(3) ఏ సభ్యుడు గాని, బదిలీ ద్వారా లేక పదోన్నతిద్వారా నియామకము కొరకు, పదోన్నతి లేక బదిలీపై నియామకము ఏ విభాగం నుండి జరుగునో ఆ విభాగంలో 5 సంవత్సరములకు తక్కువ కాకుండా సేవ ఉన్ననే తప్ప అర్హుడు కాదు.

(4) తరగతి-ఏ మరియు తరగతి-బి లలో చేర్చబడి పదోన్నతి కొరకు కేటాయించబడిన అన్ని ఉద్యోగాలు ఎంపిక ఉద్యోగాలుగా ఉండవలెను. వాటికి సంబంధించిన పదోన్నతిని ప్రతిభ మరియు సామర్థ్యం ఆధారంగా, ప్రతిభ మరియు సామర్థ్యం రెండు ఇంచుమించుగా సమానంగా ఉన్నప్పుడు సీనియారిటీని పరిగణనలోనికి తీసుకొని చేయవలెను.

(5) తరగతి-సి మరియు తరగతి-డి లలో చేర్చబడిన ఉద్యోగాలన్నీ ఎంపిక ద్వారా కాని ఉద్యోగాలుగా ఉండవలెను. వీటిలో పదోన్నతులను, సంబంధిత ఉద్యోగి ఆ ఉద్యోగాన్ని కలిగియుండుటకు అర్హుడై ఉండవలెనను షరతుకు లోబడి, సీనియారిటీ ఆధారంగా చేయవలెను.

### ఉద్యోగాలను భర్తీ చేయు పద్ధతి:

6. ఈ నిబంధనలలోని ఖండము 5 (1) లో తెలిపిన ఉద్యోగాలను భర్తీ చేయు పద్ధతి. క్రింది పట్టికలోని 1వ గడిలో తెలిపిన విభాగంలలో ఉద్యోగాలను వాటికి ఎదురుగా రెండవ గడిలో తెలిపిన రీతిలో భర్తీ చేయవలెను.

| విభాగం & ఉద్యోగం | | నియామకపు పద్ధతి |
|---|---|---|
| **తరగతి-ఏ** | | |
| **విభాగం-1** | | |
| మండలి కార్యదర్శి | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| సంచాలకులు (ఇంజనీరింగు) | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| సంచాలకులు (న్యాయ) | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| సంచాలకులు (ట్యారిఫ్) | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| సంచాలకులు (పరిపాలన) | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| **విభాగం-2** | | |
| సంయుక్త సంచాలకులు (ఇంజనీరింగు) | (i) | తరగతి-ఏ, విభాగం-3 (ఏ); 3 (బి) & 3 (ఎల్) అనగా ఉప-సంచాలకులు (ప్రసారణ); (పంపణి) మరియు (ప్రణాళిక & విద్యుత్ సేకరణ) నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| సంయుక్త సంచాలకులు (న్యాయ) | (i) | తరగతి-ఏ, విభాగం-3 (సి) & 3 (ఎమ్) అనగా ఉప-సంచాలకులు (న్యాయ) మరియు (శాసన కార్య విధానములు) నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| సంయుక్త సంచాలకులు (ట్యారిఫ్)(ఖాతాలు & ఆర్థిక విశ్లేషణ) | (i) | తరగతి-ఏ, విభాగం-3 (డి), అనగా, ఉప-సంచాలకులు / (ట్యారిఫ్) (ఖాతాలు & నుండి పదోన్నతి ద్వారా ఆర్థిక విశ్లేషణ) |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |

| | | |
|---|---|---|
| సంయుక్త సంచాలకులు (ట్యారిఫ్) (ఆర్థిక శాస్త్రము) | (i) | తరగతి-ఏ, విభాగం-3 (ఇ), అనగా, ఉప-సంచాలకులు / (ట్యారిఫ్) (ఆర్థిక శాస్త్రము) నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| సంయుక్త సంచాలకులు (ట్యారిఫ్) (ఇంజనీరింగు) | (i) | తరగతి-ఏ, విభాగం-3 (ఎఫ్), అనగా, ఉప-సంచాలకులు / (ట్యారిఫ్) (ఇంజనీరింగు) నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| సంయుక్త సంచాలకులు (సమాచార సాంకేతిక శాస్త్రం) | (i) | తరగతి-ఏ, విభాగం-3 (జి), అనగా, ఉప-సంచాలకులు / (సమాచార సాంకేతిక నుండి పదోన్నతి ద్వారా శాస్త్రం) |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |

## విభాగం-3

| | | |
|---|---|---|
| ఉప-సంచాలకులు / ప్రసారణ | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| ఉప-సంచాలకులు / పంపిణీ | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| ఉప-సంచాలకులు / న్యాయ | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| ఉప-సంచాలకులు / ట్యారిఫ్ (ఖాతాలు & ఆర్థిక విశ్లేషణ) | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| ఉప-సంచాలకులు / ట్యారిఫ్ (ఆర్థిక శాస్త్రము) | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| ఉప-సంచాలకులు / ట్యారిఫ్ (ఇంజనీరింగు) | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| ఉప-సంచాలకులు (సమాచార సాంకేతిక శాస్త్రం) | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| ఉప-సంచాలకులు / సిబ్బంది | (i) | తరగతి-బి, విభాగం-1 (ఏ), అనగా, సిబ్బంది పాలన అధికారి నుండి నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |

| | | |
|---|---|---|
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| ఉప-సంచాలకులు / చెల్లింపులు & ఖాతాలు | (i) | తరగతి-బి, విభాగం-1 (బి), అనగా, ఖాతాల అధికారి నుండి నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| ఉప-సంచాలకులు / వినియోగ దారుల సహాయం | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| మండలి కార్యదర్శికి కార్య నిర్వాహక సహాయకుడు | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |

## తరగతి-బి

## విభాగం-1

| | | |
|---|---|---|
| (ఏ) సిబ్బంది పాలన అధికారి | (i) | తరగతి-సి, విభాగం-1, అనగా, ఆంతరంగిక కార్యదర్శి నుండి నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| (బి) ఖాతాల అధికారి | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |

## తరగతి-సి

## విభాగం-1

| | | |
|---|---|---|
| ఆంతరంగిక కార్యదర్శి | (i) | తరగతి-సి, విభాగం-3, అనగా, జూనియరు సిబ్బందిపాలన అధికారి, స్టెనో-కం-కంప్యూటరు ఆపరేటరు, క్యాషియరు, లైబ్రేరియను నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |

## విభాగం-2

| | | |
|---|---|---|
| భద్రతా అధికారి | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా/ఒప్పందపు పద్ధతిపైన |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |

## విభాగం-3

| | | |
|---|---|---|
| జూనియర్ సిబ్బంది పాలనా అధికారి | (i) | తరగతి-సి, విభాగం-4, అనగా, సిబ్బంది సహాయకుడు మరియు క్లర్కు-కం-కంప్యూటరు ఆపరేటరు |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| క్యాషియరు | (i) | తరగతి-సి, విభాగం-4, అనగా, సిబ్బంది సహాయకుడు మరియు క్లర్కు-కం-కంప్యూటరు ఆపరేటరు |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| స్టెనో-కం-కంప్యూటరు ఆపరేటరు | (i) | తరగతి-సి, విభాగం-4, అనగా, సిబ్బంది సహాయకుడు మరియు క్లర్కు-కం-కంప్యూటరు ఆపరేటరు |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| లైబ్రేరియన్ | (i) | తరగతి-సి, విభాగం-4, అనగా, సిబ్బంది సహాయకుడు మరియు క్లర్కు-కం-కంప్యూటరు ఆపరేటరు |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |

## విభాగం-4

| | | |
|---|---|---|
| సిబ్బంది పాలన సహాయకుడు | (i) | తరగతి-సి, విభాగం-5, అనగా, రిసెప్షనిస్టు మరియు టెలిఫోను ఆపరేటరు నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| క్లర్కు-కం-కంప్యూటరు ఆపరేటరు | (i) | తరగతి-సి, విభాగం-5, అనగా, రిసెప్షనిస్టు మరియు టెలిఫోను ఆపరేటరు నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |

## విభాగం-5

| | | |
|---|---|---|
| రిసెప్షనిస్టు | (i) | తరగతి-డి, విభాగం-1, అనగా, మెస్సెంజరు మరియు కేర్‌టేకరు నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| టెలిఫోను ఆపరేటరు | (i) | తరగతి-డి, విభాగం-1, అనగా, మెస్సెంజరు మరియు కేర్‌టేకరు నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |

## తరగతి-డి

## విభాగం-1

| | | |
|---|---|---|
| మెస్సెంజరు | (i) | తరగతి-డి, విభాగం-2, అనగా, కార్యాలయ సబార్డినేట్లు మరియు సెక్యూరిటీగార్డుల నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| కేర్‌టేకరు | (i) | తరగతి-డి, విభాగం-2, అనగా, కార్యాలయ సబార్డినేట్లు మరియు సెక్యూరిటీగార్డుల నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |
| డ్రైవర్లు | (ii) | తరగతి-డి, విభాగం-2, అనగా, కార్యాలయ సబార్డినేట్లు మరియు సెక్యూరిటీగార్డుల నుండి పదోన్నతి ద్వారా |
| | (ii) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (iii) | నేరుగా నియామకము ద్వారా |

## విభాగం-2

| | | |
|---|---|---|
| కార్యాలయ సబార్డినేట్లు | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |
| సెక్యూరిటీగార్డులు | (i) | ప్రతినియుక్తి/ఉపనియామకం ద్వారా |
| | (ii) | నేరుగా నియామకము ద్వారా |

**7. అర్హతలు:**

ప్రధాన నిబంధన యొక్క అనుబంధము-1 లో తెలిపిన అర్హతలను కలిగియున్ననే తప్ప, ఏ వ్యక్తి గాని, ఈ నిబంధనలలోని ఖండము 6 (1) లో 2వ గడిలో తెలిపిన పద్ధతి ద్వారా 1వ గడిలో తెలిపిన విభాగంలలో నియామకము కొరకు అర్హుడుకాడు.

**8. పరీక్షలు:**

(1) అనుబంధము-1 లో తెలిపిన పరీక్షలలో ఉత్తీర్ణుడైననే తప్ప లేక అట్టి అర్హతలను సంపాదించిననే తప్ప, ఏ వ్యక్తి గాని, ఈ నిబంధనలలోని ఖండము 3 లోని 1వ గడిలో తెలిపిన ఉద్యోగాలకు, పదోన్నతికి గాని, లేక బదిలీ పై నియామకమునకు గాని అర్హుడు కాడు:

అయితే, అధీనస్థ అధికారుల కొరకైన అక్కౌంట్సు పరీక్షలో 1వ భాగములో ఇంతకు ముందే ఉత్తీర్ణుడైన వ్యక్తి కార్యనిర్వాహక అధికారుల కొరకైన అక్కౌంట్సు పరీక్షలో ఉత్తీర్ణుడు కావలసి యుండును.

(2) నేరు నియామకము ద్వారా నియమించబడిన వ్యక్తి నిర్ణీతపరచిన ప్రత్యేక పరీక్షలలో ఇంతకు ముందే ఉత్తీర్ణుడై యుండని యెడల, అర్హతా నిర్ణయ కాల వ్యవధిలో ఉత్తీర్ణుడు కావలెను.

**తాత్కాలిక నియామకములు మరియు పదోన్నతులు:**

9. ఈ సేవ లోని వివిధ కేటగిరీలలోని ఉద్యోగాలకు తాత్కాలిక నియామకములను మరియు పదోన్నతులను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు అధీనస్త సేవల నియమాలలోని నియమాలు, వరుసగా, 10 మరియు 17 లలో పొందుపరచిన సూత్రములననుసరించి చేయవలెను.

**నియామకాలలో ప్రత్యేక కేటాయింపు (రిజర్వేషను):**

10. వివిధ విభాగాలలోని ఉద్యోగాలలో నియామకములు చేయునప్పుడు మరియు పదోన్నతులు ఇచ్చునప్పుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు అధీనస్త సేవల నియమాలలోని 22 మరియు 22-ఏ నియమాలలో నిర్ణీతపరచిన విధంగా నేరుగా నియామకము ద్వారా లేక నేరు నియామకము కాకుండా ఇతర విధంగా, సర్వీసులో నియామకమును చేసే సందర్భంలో కేటాయింపుకు సంబంధించిన ప్రత్యేక నియమాన్ని అనుసరించాలి.

**మండలిచే నిబంధనల సడలింపు:**

11. సేవలకు చెందిన ఎవరేని సభ్యుని విషయంలో లేక ఒక తరగతికి చెందిన ఏదేని కేటగిరీకి నియమించబడు ఎవరేని వ్యక్తి విషయంలో, సరియైనదని లేక న్యాయోచితమైనదని మండలి భావించు రీతిలో వ్యవహరించుటకు, ఈ నిబంధనలలో ఉన్నదేదియూ మండలి అధికారములను పరిమితము చేయునదిగా లేక తగ్గించునదిగా భావించరాదు:

అయితే, ఏదేని అట్టి నిబంధన ఏదేని తరగతికి చెందిన సభ్యునికి లేక ఎవరేని వ్యక్తికి వర్తించునప్పుడు, ఆ కేసును ఆ నిబంధనలో ఏర్పరచిన దానికంటె తక్కువ అనుకూలముగా ఆ వ్యక్తికి వర్తించునట్లుగా వ్యవహరించరాదు.

**(మండలి ఉత్తరువు ద్వారా జారీచేయబడినది)**

## అనుబంధము-1

## పరీక్షలు

## (ఖండము 8 (1) క్రింద)

| క్ర.సం. | ఉద్యోగం పేరు | పరీక్ష పేరు |
|---|---|---|
| 1. | తరగతి-ఏ లోని అధికారులు అందరూ | కార్యనిర్వాహక అధికారుల అక్కౌంట్సు పరీక్ష |
| 2. | ఆంతరంగిక కార్యదర్శి | అధీనస్త అధికారుల అక్కౌంట్సు పరీక్ష, భాగము-I మరియు భాగము-II. |
| 3. | భద్రతా అధికారి | అధీనస్త అధికారుల అక్కౌంట్సు పరీక్ష, భాగము-I |
| 4. | జూనియరు సిబ్బంది పాలనా అధికారి | అధీనస్త అధికారుల అక్కౌంట్సు పరీక్ష, భాగము-I మరియు భాగము-II. |
| 5. | స్టెనో-కం-కంప్యూటరు ఆపరేటరు | అధీనస్త అధికారుల అక్కౌంట్సు పరీక్ష, భాగము-I |
| 6. | లైబ్రేరియను | అధీనస్త అధికారుల అక్కౌంట్సు పరీక్ష, భాగము-I |
| 7. | క్లర్కు-కం-కంప్యూటరు ఆపరేటరు | అధీనస్త అధికారుల అక్కౌంట్సు పరీక్ష, భాగము-I |
| 8. | సిబ్బంది పాలన సహాయకుడు | అధీనస్త అధికారుల అక్కౌంట్సు పరీక్ష, భాగము-I |

హైదరాబాదు
తేదీ: 30.7.2013

ఎమ్.డి. మనోహర్ రాజు
మండలి కార్యదర్శి